సంపుటి :02 సంచిక :186 పేజీలు :06 వెల ₹5

అక్షర దర్బార్

www.aksharadarbar.com Voice of the people

బుధవారం 17, సెప్టెంబర్ 2025



# బీఆర్ఎస్ నేతల తీరు సిగ్గుచేటు

- మీరు విలీనం చేసుకున్న ఎమ్మెల్యేలపై ఎందుకు మాట్లాడరు
- కాళేశ్వరం అవినీతిపై మాట్లాడనివారు
- కడియం గురించి మాట్లాడుతున్నారు
- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే నాయిని

05

# గర్భంలోనే పసిగుడ్డను చిదుముతున్నరు!

మరిపెడ మండలానికి చెందిన వివాహితకు మొదటి కాన్పులో ఆడపిల్ల జన్మించింది. రెండోసారి గర్భం దాల్చింది. గర్భంలో ఉన్నది ఆడశిశువు అని తెలిసి మండలానికి చెందిన ఓ వ్యక్తిని సంప్రదించింది. అతడు గర్భవిచ్ఛిత్తి మాత్ర ఇచ్చాడు. అనంతరం మహిళకు తీవ్రమైన రక్తస్రావమైంది. దీంతో భర్త ఆమెను జిల్లా కేంద్రంలోని ఓ ఆసుపత్రికి తరలించాడు. అక్కడి నుంచి మరో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మహిళ మరణించింది.

మరిపెడ శివారులోని ఓ తండా మహిళకు అప్పటికే ఇద్దరు ఆడపిల్లలు. ఆమె మళ్ళీ గర్భం దాల్చింది. దీంతో ఆమె భర్తతో కలిసి ఓ ఆర్ఎంపీని సంప్రదించింది. అబార్షన్ చేయించుకున్నది.

ఖమ్మం జిల్లాలోని ఓ గ్రామానికి చెందిన మహిళకు మొదటి కాన్పులో ఆడపిల్ల జన్మించింది. ప్రైవేటు వ్యక్తుల సాయంతో రెండోసారి ఆడబిడ్డ పుడుతుందని తెలిసి దంపతులు మరిపెడ బంగ్లాకు వచ్చారు. ఓ ప్రైవేట్ క్లినిక్ ఆర్ఎంపీని సంప్రదించి గర్భవిచ్ఛిత్తి చేయించారు. ఇలా మరిపెడ మండలంలో యథేచ్ఛగా గర్భవిచ్ఛిత్తి, అబార్షన్ల దందా నడుస్తున్నది. ఇలా ఈ ప్రాంతంలో అక్రమ లింగ నిర్ధారణ పరీక్షలు, గర్భస్రావాలు, భ్రూణ హత్యలకు కేంద్రంగా మారిందనే వార్తలు వినిపిస్తున్నాయి. – అక్షర దర్బార్, మరిపెడ 02




- మరిపెడ కేంద్రంగా అక్రమ అబార్షన్లు
- నిబంధనలకు విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు
- ఆడపిల్ల పుడుతుందని తెలిసి గర్భవిచ్ఛిత్తి కోరుకుంటున్న దంపతులు
- ప్రైవేటు డాక్టర్లకు రూ.50 వేల వరకు ముట్టజెప్పున్న వైనం..

02

## ఘనంగా ప్రజాపాలన

# దినోత్సవ వేడుకలు




- వరంగల్ లో మంత్రి సురేఖ, హనుమకొండలో మంత్రి పొంగులేటి, ములుగులో మంత్రి సీ తక్క జాతీయ పతాకం ఆవిష్కరణ
- వేడుకల్లో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, ప్రజాప్రతినిధులు, అధికారులు
- అమరవీరులకు నివాళులు

05

# మహారాష్ట్రలో ఎన్‌కౌంటర్

## ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి

05



# సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే – సీపీఐ

అక్షర దర్బార్, కేసముద్రం: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని సిపిఐ మండల కన్వీనర్ చొప్పరి శేఖర్, నాయకుడు మంద భాస్కర్ అన్నారు. బీజేపీ పోరాట చరిత్రను వక్రీకరిస్తోందని విమర్శించారు. నిజాం పాలనను కూలదోసింది కమ్యూనిస్టుల పోరాటమేనని, 10 లక్షల ఎకరాలు పేదలకు పంచిన ఘనత సీపీఐకే చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాసు సాయి చరణ్, మడత నారాయణ, పూజారి రవి, దాసరి సాయిలు, భూక్య శ్రీను, భూక్య దేవేందర్, సింగని బిక్షపతి, కరుణాకర్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# సీసీ రోడ్డు పనులు పూర్తి చేయాలి

## ఎమ్మెల్యేకు ముదిరాజ్ కులస్తుల వినతి

అక్షర దర్బార్, పరకాల: పరకాల మున్సిపాలిటీ పరిధిలోని పరకాల–హనుమకొండ రోడ్డులో సాయిబాబా గుడి నుండి ముదిరాజ్ కులస్తుల పెద్దమ్మ తల్లి గుడి, 100 పడకల ఆసుపత్రి వెనుక రోడ్డు వరకు అర్ధాంతరంగా నిలిచిపోయిన సిసి రోడ్డు పనులను పునరుద్ధరించాలని పరకాల ముదిరాజ్ కులస్తుల సంఘ సభ్యులు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక నిధుల ద్వారా వెంటనే పనులు మంజూరు చేసి పూర్తి చేయాలంటూ ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పంచగిరి జయమ్మ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీను, ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షులు బోయిని రాజేష్, కార్యదర్శి గొడుగు నాగరాజు, డైరెక్టర్లు జంగేటి సారంగపాణి, తదితరులు పాల్గొన్నారు.





- మరిపెడ మండలానికి చెందిన వివాహితకు మొదటి కాన్పులో ఆడపిల్ల జన్మించింది. రెండోసారి గర్భం దాల్చింది. గర్భంలో ఉన్నది ఆడశిశువు అని తెలిసి మండలానికి చెందిన ఓ వ్యక్తిని సంప్రదించింది. అతడు గర్భవిచ్ఛిత్తి మాత్ర ఇచ్చాడు. అనంతరం మహిళకు తీవ్రమైన రక్తస్రావమైంది. దీంతో భర్త ఆమెను జిల్లా కేంద్రంలోని ఓ ఆసుపత్రికి తరలించాడు. అక్కడి నుంచి మరో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మహిళ మరణించింది.
- మరిపెడ శివారులోని ఓ తండా మహిళకు అప్పటికే ఇద్దరు ఆడపిల్లలు. ఆమె మళ్ళీ గర్భం దాల్చింది. దీంతో ఆమె భర్తతో కలిసి ఓ ఆర్ఎంపీని సంప్రదించింది. అబార్షన్ చేయించుకున్నది.
- ఖమ్మం జిల్లాలోని ఓ గ్రామానికి చెందిన మహిళకు మొదటి కాన్పులో ఆడపిల్ల జన్మించింది. ప్రైవేటు వ్యక్తుల సాయంతో రెండోసారి ఆడబిడ్డ పుడుతుందని తెలిసి దంపతులు మరిపెడ బంగ్లాకు వచ్చారు. ఓ ప్రైవేట్ క్లినిక్ ఆర్ఎంపీని సంప్రదించి గర్భవిచ్ఛిత్తి చేయించారు. ఇలా మరిపెడ మండలంలో యథేచ్ఛగా గర్భవిచ్ఛిత్తి, అబార్షన్ల దందా నడుస్తున్నది. ఇలా ఈ ప్రాంతంలో అక్రమ లింగ నిర్ధారణ పరీక్షలు, గర్భస్రావాలు, భ్రూణ హత్యలకు కేంద్రంగా మారిందనే వార్తలు వినిపిస్తున్నాయి.

# గర్భంలోనే పసిగుడ్డను చిదుముతున్నారు!

- మరిపెడ కేంద్రంగా అక్రమ అబార్షన్లు
- నిబంధనలకు విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు
- ఆడపిల్ల పుడుతుందని తెలిసి గర్భవిచ్ఛిత్తి కోరుకుంటున్న దంపతులు
- ప్రైవేటు డాక్టర్లకు రూ.50 వేల వరకు ముట్టజెప్తున్న వైనం..

అక్షరదర్బార్, మరిపెడ : మరిపెడ మండలానికి చెందిన ఒక మహిళ స్థానిక యువకుడితో వివాహేతర సంబంధం నెరపింది. అలా గర్భం దాల్చింది. ఈ విషయం తెలుసుకున్న యువకుడు ముఖం చాటేశాడు. దీంతో ఆ మహిళ మరిపెడలోని ఓ ఆర్ఎంపీని సంప్రదించింది. ఆర్ఎంపీ ఆమెకు మాత్రలు ఇచ్చి పిండాన్ని తొలగించేశాడు. ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల సరిహద్దులో మరిపెడ ఉండటంతో ఈ ప్రాంతానికి చెందిన వ్యక్తులు మూడు జిల్లాలను టార్గెట్ చేసుకుని దందా చేస్తున్నారు. అనర్హులైన వ్యక్తులు, ప్రైవేట్ క్లినిక్‌ల ముసుగులో దందాను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. మహబూబాబాద్, ఖమ్మం ప్రాంతాల్లోని కొన్ని స్కానింగ్ కేంద్రాలతో ఒప్పందం కుదుర్చుకుని, గర్భంలోని బిడ్డ లింగ నిర్ధారణ చెప్పినందుకు రూ.5 వేల నుంచి రూ.10 వేలు వసూలు చేస్తున్నారు. ఆ తర్వాత దళారీ వ్యవస్థ ద్వారా ఆర్ఎంపీ/ పీఎంపీ డాక్టర్లను సంప్రదించి, గర్భస్రావానికి రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు ప్యాకేజీ మాట్లాడుకుంటున్నట్లు సమాచారం. ఎలాంటి అనుమానాలకు తావివ్వకుండా ఉండేందుకు ఈ కేంద్రాలు నిర్ధారణకు ప్రత్యేక కోడ్‌ల వినియోగిస్తున్నారు. ఎలాంటి రిపోర్టులు ఇవ్వకుండా జాగ్రత్త పడుతున్నారు.

## - ఒక మరణం..



చట్ట వ్యతిరేకమైన అక్రమ కార్యకలాపాల వల్ల మరిపెడలో అనర్హుడైన వైద్యుడు ఒక గర్భిణికి గర్భవిచ్ఛిత్తి చేసేందుకు ఎంటీపీ కిట్‌ను వినియోగించాడు. దీంతో ఆ గర్భిణి తీవ్రమైన రక్తస్రావంతో మరణించింది. ఈ విషయాన్ని బయటకు రాకుండా ఉండటానికి క్లినిక్ నిర్వాహకులు బాధిత కుటుంబంతో ఏకంగా రూ.10 లక్షల ఒప్పందం చేసుకున్నట్లు తెలిసింది. ఇంకొందరు ప్రైవేటు వైద్యులైతే జ్వరానికి ఇచ్చే మాత్రల కంటే తమ క్లినిక్‌లో గర్భవిచ్ఛిత్తి మాత్రలే ఎక్కువగా నిల్వ చేస్తున్నట్లు సమాచారం. పుట్టేది ఆడబిడ్డ అని తెలియగానే, పెళ్లి భారమవుతుందని, కట్నకానుకలు తేవాలని, లేదా వారసుడు కావాలనే ఆశతో దంపతులు గర్భవిచ్ఛిత్తి వైపు ఆలోచిస్తున్నారు. భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారు. స్త్రీ, పురుష నిష్పత్తిని తీవ్రంగా దెబ్బతీస్తున్నది. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం ప్రకారం ఇది నేరం, అయినా కూడా కొందరు వైద్య ముసుగులో దీనిని వ్యాపారంగా మార్చుకున్నారు.

## - నిబంధనల్లేవ్..

వాస్తవానికి, కేవలం శిశువుకి ప్రమాదం ఉందనుకుంటే తప్ప స్కానింగ్ పరీక్షలు నిర్వహించకూడదు. కానీ చిన్నచిన్న సమస్యలకు కూడా స్కానింగ్ చేసి, కడుపులోని బిడ్డ ఆడో, మగో తెలుసుకునే అవకాశం కల్పిస్తున్నారు. కనీస అర్హత లేకుండా స్కానింగ్ సెంటర్లు, ప్రైవేట్ ఆసుపత్రులలో ఈ అక్రమ దందా విచ్చలవిడిగా సాగుతున్నప్పటికీ, వైద్య ఆరోగ్యశాఖ అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తోంది. సకాలంలో తనిఖీలు నిర్వహించకపోవడం, అనుమతి లేని క్లినిక్‌లపై చర్యలు తీసుకోకపోవడం, కొందరు అధికారులు నిర్వాహకులు ఇచ్చే సొమ్ముకు తలొగ్గడం వల్లే భ్రూణ హత్యలు కొనసాగుతున్నాయి. ఆడబిడ్డను కడుపులోనే కడతేరుస్తున్న అసాంఘిక చర్యలను అరికట్టాలంటే వైద్యాధికారులు వెంటనే స్పందించి, స్కానింగ్ సెంటర్లు, గర్భవిచ్ఛిత్తి చేసే ప్రైవేటు వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# గ్రామాల అభివృద్ధే లక్ష్యం

## –ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

అక్షర దర్బార్, నర్సంపేట/దుగ్గొండి : గ్రామాల అభివృద్ధే ప్రధాన లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. బుధవారం ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో తొగర్రాయి, మందపల్లి, మధిర, అడవిరంగాపురం గ్రామాల్లో సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శంకుస్థాపనలు చేశారు. గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయడమే తన లక్ష్యమని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో ఆరు గ్యారెంటీల వంటి పథకాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, కర్ణగంటి పార్వతమ్మ, తోకల శ్రీనివాస్ రెడ్డి, సుక్క రమేష్, ఒలిగ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ

తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవ వేడుకలలో భాగంగా, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే 1947 ఆగస్టు 15 నుంచి తెలంగాణ స్వాతంత్ర్యం వరకు జరిగిన చరిత్రను వివరించి, అప్పటి నిజాం పాలనపై సైనిక చర్యల ఫలితంగా తెలంగాణకు స్వేచ్ఛ వచ్చినదని తెలిపారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, టీపీసీసీ సభ్యులు పెండె రామానంద్, పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మాజీ మున్సిపల్ ఫోర్‌లీడర్ వేముల సాంబయ్య గౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ, జిల్లా ఓబిసి అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారిని ఆశీర్వదించిన సోదా

అక్షర దర్బార్, పరకాల: పరకాల మున్సిపల్ 5వ వార్డ్ మాజీ కౌన్సిలర్ గొర్రె స్రవంతి–రాజు దంపతుల కూతురు హాసిని నూతన వస్త్ర పుష్పాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, పరకాల మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సోదా రామకృష్ణ, మాజీ కౌన్సిలర్ ఏకు రాజు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



అక్షర దర్బార్, చిట్యాల: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి చిట్యాల మండల కేంద్రంలో గురువారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్ మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి విద్యా, వైద్య వ్యవస్థలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. కేజీ నుండి పీజీ వరకు నాణ్యమైన విద్య, రెసిడెన్షియల్ పాఠశాలల్లో భోజనం నాణ్యత, కాస్మో మిక్స్ చార్జీల పెంపు వంటి సంస్కరణలతో పాటు, విద్యార్థుల కోసం రూ.600 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు నాగరాజు, వెంకటేష్, కుమార్, వంశీ, రాజేష్, రాకేష్, సుమన్, చింటు తదితరులు పాల్గొన్నారు.

## విమోచన జెండా ఆవిష్కరణ



అక్షర దర్బార్ నల్లబెల్లి : సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినాన్ని పురస్కరించుకొని నల్లబెల్లి గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామపంచాయతీ కార్యదర్శి జెండా ఆవిష్కరణ చేసి తెలంగాణ విమోచన దినాన్ని ఘనంగా నిర్వహించారు ఆయనతోపాటు పులి చక్రపాణి. లింగయ్య. ఐలయ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# పరకాల గడ్డ అమరుల త్యాగాలకు ప్రతీక

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



అక్షర దర్బార్, పరకాల: పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, అమరధామం, అమరవీరుల స్మారక భవనంలో బుధవారం ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర సమరయోధులను ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పరకాల గడ్డ చారిత్రక ప్రాధాన్యత కలిగిన ప్రదేశమని, అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. నిజాం పాలన నుండి విముక్తి పొందడంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదల సంక్షేమమే లక్ష్యమని, సన్నబియ్యం, ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ వంటి పథకాలు అమలు అవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాలలో ఘనంగా విమోచన వేడుకలు

అక్షర దర్బార్, చిట్యాల: చిట్యాల మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి జాతీయ జెండా ఆవిష్కరించి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనతో పాటు టీఆర్ఎస్ ప్రభుత్వ నియంత్రణల నుంచి కూడా ప్రజలు విముక్తి పొందారని, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో పేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దబ్బెట రమేష్, గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, జ్యోతి రెడ్డి, దొడ్డి కిష్టయ్య, బుర్ర లక్ష్మణ్ గౌడ్, మట్టికే రవీందర్, నాగరాజు, కొరిసాంబశివుడు, సరిగమల సదానందం, గుర్రపు నరసయ్య, క్యాత మార్కండేయ, పిట్టల సాంబయ్య, చిలుముల రాజమౌళి, శనిగరపు మొగిలి, దేవేందర్ రావు, మేకల రాజయ్య, కట్కూరి సుమన్, మెరుగు సంపత్ పాల్గొన్నారు.



## కమ్యూనిస్టుల పోరాట ఫలితమే తెలంగాణ విలీనం

### సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు చింతకింది కుమారస్వామి



అక్షర దర్బార్, నల్లబెల్లి : నిజాం పాలనలో రైతులు, పేదలు, మహిళలు ఎదుర్కొన్న అణచివేతకు ప్రతిగా జరిగిన రైతాంగ సాయుధ పోరాటమే తెలంగాణ విలీనం సాధ్యమైన కారణం అని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు చింతకింది కుమారస్వామి అన్నారు. నల్లబెల్లిలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల క్రాంతి కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, చిట్యాల ఐలమ్మ, షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య వంటి అమర వీరుల పోరాటం వల్ల భూస్వాములు పల్లెలు వదిలి పారిపోయారని గుర్తుచేశారు. ఈ సాయుధ పోరాటంలో 4 వేల మంది రైతులు, మహిళలు అమరులై, 10 లక్షల ఎకరాల భూమి పంచబడి, వేలాది మంది జైలు పాలయ్యారని తెలిపారు. నిజాం విధేయుడైన ఉస్మాన్ అలీఖాన్ పాలన ముగిసి, 1946–51 మధ్య పోరాటం వల్లే హైదరాబాద్ రాష్ట్రం భారతదేశంలో విలీనం జరిగిందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బొడ్డుల నరసయ్య, జక్కుల నరసింహస్వామి, దిండు భరత్, కోల లింగయ్య, గాజుల రాజేందర్, ఒడ్డాల కుమారస్వామి, చింత వెంకన్న, గాజుల రాజమౌళి, గొర్రె రమేష్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల రక్షణే పోలీసుల కర్తవ్యం

### - భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే



అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్: ప్రజల రక్షణే పోలీసుల ప్రధాన కర్తవ్యమని భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎస్పీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి, పట్టుదలతో 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ సువిశాల భారతదేశంలో విలీనం అయ్యి ప్రజాస్వామ్య దశలోకి ప్రవేశించిందని వివరించారు. రాచరిక పరిపాలన నుండి ప్రజల పాలన వైపు వచ్చిన ఈ పరివర్తన ప్రజాస్వామ్య శక్తికి ప్రతీక అని పేర్కొన్నారు. అదేవిధంగా, ఎస్పీ పోలీసు సిబ్బందిని ఉద్దేశించి – ప్రజల రక్షణే తమ ధ్యేయమని, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని సూచించారు. అధికారులు, సిబ్బంది మరింత సమన్వయంతో, నిజాయితీతో విధులు నిర్వహించి జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీ శ్రీ నరేష్ భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు ఆర్ఐ రత్నం , సిఐలు ఎస్ఐలు, డిపిఓ స్టాఫ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

అక్షర దర్బార్, చిట్యాల: చిట్యాల విశ్వబ్రాహ్మణ మండల శాఖ ఆధ్వర్యంలో, టేకుమట్ల ఉమ్మడి అర్చక సంఘం నిర్వహణలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. వేడుకలో శృంగారపు రంగాచారి, భగవంతాచారి, కలవచర్ల కృష్ణమాచార్యులు, పెద్దోజు రాకేష్ చార్యులు, బలబత్తుల రాజేష్ చార్యులు, పోలోజు అఖిల్ చార్యులు, వడ్లూరి బ్రహ్మచార్యులు, జగదీష్ చార్యులు పాల్గొన్నారు.




## అమరవీరుల పేరుతో వైద్య కళాశాలను నిర్మించాలి

### అమరులకు నివాళులర్పించిన గంట కళావతి



అక్షర దర్బార్, పరకాల: పరకాల పట్టణంలో అమరవీరుల మైదానంలో అమరవీరులకు నివాళులర్పించిన పరకాల పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరకాల విప్లవాలకు పురిటి గడ్డ అని పేర్కొన్నారు. రజాకార్ల అకృత్యాలను ఎదిరించి నిలబడ్డ మన అమరుల వీరత్వాన్ని మనం స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. అమరవీరులకు గుర్తింపుగా పరకాలలో ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేసి తగిన గుర్తింపు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ డైరెక్టర్ ఈర్ల పాప, మహిళ పట్టణ కార్యదర్శి సాంబరాజు జ్యోతి, గుడెల్లి రజిత, అంబీర ఉమ, దాసరి పద్మ, కరుణ, వసంత తదితరులు పాల్గొన్నారు.



# అఖండ భారత్ నిర్మాణమే పీఎం మోడీ లక్ష్యం

**–చిట్యాలలో ఘనంగా జన్మదిన వేడుకలు**

అక్షర దర్బార్, చిట్యాల : భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవాన్ని చిట్యాలలో భాజపా శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం సివిల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ, "అఖండ భారత్ నిర్మాణమే లక్ష్యంగా నరేంద్ర మోడీ నిరంతరం శ్రమిస్తున్నారు. భారతమాత సేవలో నిరంతరం పరితపిస్తున్న కారణజన్ముడు ఆయన. 75 ఏళ్ల భారత రాజకీయ చరిత్రను తిరగరాసి, 140 కోట్ల భారతీయుల భవిష్యత్తును తీర్చిదిద్దిన అపర చాణక్యుడు మోడీ" అని కొనియాడారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చెక్క నరసయ్య, సుద్దాల వెంకటరాజు, వీరు గజనాల రవీందర్, గుండ సురేష్, మేడం శ్రీకాంత్, చింతల రాజేందర్, నల్ల శ్రీనివాస్ రెడ్డి, గోపగాని స్వామి, అశోక్ చారి, చెన్నవేని సంపత్, వీరస్వామి, వివేక్, కదం రాజు, సూర శ్రీకాంత్, కేంసారపు ప్రభాకర్, వల్లాల ప్రవీణ్, సాదా సదానందం, శ్రీహరి, బుర్రి తిరుపతి, కత్తుల ఐలయ్య, గొప్పగాని రాజు, మాదారం రాజు, ప్రభాకర్, మార్తా అశోక్, సారంగపని, తీగల వంశీ  పాల్గొన్నారు.

## పరకాలలో బీజేపీ ఆధ్వర్యంలో..

అక్షర దర్బార్, పరకాల: పరకాలలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణ శాఖ కార్యాలయంలో అధ్యక్షుడు గాజుల నిరంజన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, అనంతరం అమరధామంలో అమరవీరులకు నివాళులర్పించారు. ఈ వేడుకలకు పరకాల నియోజకవర్గ కాంటెస్ట్ ఎమ్మెల్యే పగడాల కాళీ ప్రసాద్ రావు, రాష్ట్ర నాయకులు డా. సిరంగి సంతోష్ కుమార్, డా. పెసరు విజయచందర్ రెడ్డి, కొండేటి శ్రీధర్, ఎడ్ల అశోక్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి, ప్రభుత్వ దవాఖానలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దేవుడు మేఘనాథ్, జయంత్ లాల్, బెజ్జంకి పూర్ణ చారి, సంఘ పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, ఎర్ర రామన్న, సిరంగి సతీష్ కుమార్, మార్త రాజభద్రయ్య, కుక్కల విజయ్ పాల్గొన్నారు.



# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

అక్షర దర్బార్, పరకాల: నడికూడ మండల కేంద్రంలో బుధవారం మండల అధ్యక్షుడు కడివెండి నరేందర్ చారి నేతృత్వంలో స్వామివారి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి, జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమానికి కమిటీ గౌరవాధ్యక్షుడు బెజ్జంకి వెంకటయ్య చారి, అధ్యక్షు డు ఎలకంటి రాజు చారి, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి కుడ్ల మలహాల్ రావు తదితరులు హాజరయ్యారు.






# ప్రజల అభ్యున్నతే ప్రజాపాలన లక్ష్యం

**–ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

అక్షర దర్బార్, భూపాలపల్లి  :  ప్రజల అవసరాలు, అభ్యున్నతే ప్రజాపాలన లక్ష్యం, ప్రజల సమస్యల పరిష్కారమే నిజమైన పాలన" అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలలో భాగంగా, భూపాలపల్లి మంజూరునగర్‌లోని తన క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు మేలు చేయడానికే కట్టుబడి ఉందని అన్నారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం, పారదర్శకత, జవాబుదారీతనం ప్రజా పాలనకు మూల సూత్రాలని గుర్తు చేశారు. రాష్ట్ర అభి



వృద్ధిలో ప్రతి ఒక్కరి పాత్ర ముఖ్యమని, ప్రజలు ప్రభుత్వంపై విశ్వాసం ఉంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొని జెండా వందన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## చెన్నా చందర్ కుటుంబానికి అండగా ఉంటా

అక్షర దర్బార్, చిట్యాలఅనారోగ్యంతో బాధపడుతున్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెన్నా చందర్ కుటుంబానికి అండగా ఉంటానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు హామీ ఇచ్చారు. ట్రైకార్ చైర్మన్ డాక్టర్ బెల్లయ్య నాయక్‌తో కలిసి సీఎంఆర్ఎఫ్ క్రింద రూ.1.90 లక్షల చెక్కును జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సేంద్రియ పద్ధతులతో అధిక దిగుబడులు



అక్షర దర్బార్, పరకాల: నడికూడ మండల కేంద్రంలో సేంద్రియ పద్ధతులతో అధిక దిగుబడులు సాధించవచ్చని మణికంఠ ట్రేడర్స్ ఆధ్వర్యంలో విల్సన్ అగ్రి సైన్స్  వారు సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. విల్సన్ అగ్రి సైన్స్ ప్రతినిధులు మాట్లాడుతూ, రసాయనాలను తక్కువగా వాడడం ద్వారా అధిక దిగుబడితో పాటు నాణ్యమైన ధర లభిస్తుందని తెలిపారు. చైనా, ఆస్ట్రేలియా, అమెరికా, జపాన్ వంటి దేశాలు సేంద్రియ పద్ధతుల్లో పండించిన పంటలను ఎక్కువగా దిగుమతి చేసుకుంటున్నాయని, రైతులు కూడా సేంద్రియ పద్ధతులను పాటించి లాభాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ చిట్టెం శ్రీనివాస్, పల్నాటి వంశీ కష్ణ (మార్కెటింగ్ హెడ్), మణికంఠ ట్రేడర్స్ యజమాని ఊర సతీష్ రావు, నడికుడ మాజీ సర్పంచ్ ఊర రవీందర్రావు,వివిధ గ్రామాల నుంచి 150 మంది రైతులు పాల్గొన్నారు.



# పరకాలలో ఘనంగా మోడీ బర్త్ డే వేడుకలు..

అక్షర దర్బార్, పరకాల: పరకాల పట్టణంలో బుధవారం భారత ప్రధాని నరేంద్ర దామోదర్ దాస్ మోదీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని 40వ డివిజన్ అధ్యక్షుడు వెనిశెట్టి రాజేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చందుపట్ల రాజేందర్ రెడ్డి, కుక్కల విజయ్, కానుగుల గోపి, బెజ్జంకి కర్ణాకర్, శంకరచార చారి, కృష్ణ, నర్సింహ, రాజు, భరత్, రమేష్, మొగిలి, విక్రమ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారిని ఆశీర్వదించిన చల్లా జ్యోతి

అక్షర దర్బార్, పరకాల: పరకాల మున్సిపల్ 5వ వార్డ్ మాజీ కౌన్సిలర్ గొర్రె స్రవంతి–రాజు దంపతుల కూతురు హాసిని నూతన వస్త్ర పుష్పాలంకరణ వేడుకకు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారె డ్డి సతీమణి జ్యోతి, బీఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి, మాజీ కౌన్సిలర్లు చందుపట్ల సుజాత సాయి తిరుపతి రెడ్డి, బండి రమ సారంగ పాణి, శనిగరపు రజని నవీన్, పరకాల మున్సిప ల్ మాజీ వైస్ చైర్మన్ రేగురి విజయపాల్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

# బీఆర్ఎస్ నేతల తీరు సిగ్గుచేటు

**-ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

అక్షర దర్బార్, హనుమకొండ: కాళేశ్వరం అవినీతిపై మాట్లాడని బీఆర్ఎస్ నేతలు కడియం శ్రీహరి పార్టీ మార్పు గురించి మాత్రమే మాట్లాడుతున్నారని, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి బుధవారం అన్నారు. బీఆర్ఎస్‌లో విలీనం చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై ఇప్పటికీ సమాధానం ఇవ్వలేదని, నిధుల మంజూరులో కడియం శ్రీహరి చేసిన సేవలను గుర్తించాల్సిందన్నారు.



విద్యార్థుల బలిదానాల, ప్రజా అభివృద్ధి, రాష్ట్రంలో ప్రతిపక్ష హోదా లేకపోవడాన్ని విమర్శిస్తూ, బీఆర్ఎస్ నేతల ప్రవర్తన సిగ్గుచేటని అన్నారు. కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, కేఆర్ నాగరాజు, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య పాల్గొన్నారు.

# మహారాష్ట్రలో ఎన్ కౌంటర్

**- ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి**

అక్షరదర్బార్, గడ్చిరోలి: మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో బుధవారం మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతిచెందారు. గట్టా పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారం ఆధారంగా భద్రతా బలగాలు గాలింపు చేపట్టాయి. ఈ క్రమంలో రెండు వర్గాల మధ్య చోటుచేసు కున్న కాల్పుల్లో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఘటనా స్థలంలో జవాన్లు భారీగా మందుగుండు సామగ్రిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.

**- 12 మంది మావోల లొంగుబాటు**

ఛత్తీస్‌గఢ్ నారాయణ్‌పూర్ జిల్లాలో 12 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో ఇద్దరు ఏరియా కమిటీ సభ్యులు ఉన్నారు. వీరిలో తొమ్మిది మంది తలలపై మొత్తంగా రూ.18 లక్షల రివార్డు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. లొంగిపోయిన వారిలో ఐదుగురు మహిళలు ఉన్నారు. ఈ జిల్లాలో ఇప్పటివరకు 177 మంది మావోయిస్టులు లొంగిపోయారని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు.



# డ్రైవర్లు, శ్రామిక్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

అక్షరదర్బార్, హైదరాబాద్: టీజీ ఆర్టీసీలో డ్రైవర్లు, శ్రామిక్ పోస్టుల భర్తీకి తెలంగాణ పోలీసు నియామక మండలి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆర్టీసీలో 1000 డ్రైవర్, 743 శ్రామిక్ పోస్టులు భర్తీ చేయనున్నట్లు నోటిఫికేషన్‌లో పేర్కొంది. అభ్యర్థులు అక్టోబరు 8 నుంచి 28 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. డ్రైవర్ పోస్టులకు 22 నుంచి 35 ఏళ్లు, శ్రామిక్ పోస్టులకు 18 నుంచి 30ఏళ్ల వయసు వారు అర్హులు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ కేటగిరీ వారికి 5 ఏళ్లు, ఎక్స్ సర్వీస్ మెన్ పోస్టుకు 3ఏళ్లు వయో పరిమితి సడలింపు ఉంటుంది స్కిల్ టెస్ట్, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఆధారంగా ఎంపిక ఉంటుంది. పూర్తి వివరాల కోసం www.tgprb.inను సందర్శించవచ్చు.

# ఆరోగ్యశ్రీ సేవలను కొనసాగించాలి

**వైద్యారోగ్యశాఖ మంత్రి రాజనర్సింహా**

అక్షరదర్బార్, హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రైవేటు ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలను యథాతథంగా కొనసాగించాలని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్‌ను తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా బుధవారం కోరారు. గత ప్రభుత్వంలో నెలకు రూ.50కోట్లు కూడా రిలీజ్ అవ్వలేదని, తమ ప్రభుత్వం రూ.100 కోట్లు ఇచ్చేందుకు అంగీకారం తెలిపామన్నారు. ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులో లేక పోవడంతో తాము ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుంటున్నామని వివరించారు.






# ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

- వరంగల్ లో మంత్రి సురేఖ, హనుమకొండలో మంత్రి పొంగులేటి, ములుగులో మంత్రి సీతక్క జాతీయ పతాకం ఆవిష్కరణ
- వేడుకల్లో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, ప్రజాప్రతినిధులు, అధికారులు
- అమరవీరులకు నివాళులు






అక్షరదర్బార్, వరంగల్ : తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మంత్రులు ప్రభుత్వ విప్‌లు, రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. వరంగల్ జిల్లాలో ఓ సిటీ ఎదురుగా ఉన్న ఐడీఓసీ మైదానంలో జరిగిన ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాలయ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ సత్య శారద, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, డీసీపీ అంకిత్ కుమార్, ఏసీపీ శుభం తదితరులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. హనుమకొండలో ఐడీఓసీ వద్ద జరిగిన ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, ఐఅండ్ పీఆర్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వరంగల్ ఎంపీ కడియం కావ్య, పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, కుడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి, సీపీ సన్ ప్రీత్ సింగ్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదాలత్ కూడలిలోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. ములుగు జిల్లా కేంద్రంలో జరిగిన ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ దివాకర, ఎస్పీ శబరీష్, ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ లో జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జరిగిన ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రునాయక్ జాతీయ జెండా ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు, అధికారులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ వద్ద జరిగిన ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తదితరులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు తమ క్యాంపు కార్యాలయాల వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జీడబ్ల్యూఎంసీ కార్యాలయంలో గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. భూపాలపల్లి జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ కిరణ్ ఖరే, ములుగు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ శబరీష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

అక్షర దర్బార్, (నూగూరు) వెంకటాపురం : మండలంలోని వీరభద్రవరం గ్రామంలోని ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న గగ్గూరి రామక్క నిరుపేద కుటుంబానికి బుధవారం జాతీయ బిసి సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచెర్ల నాగేశ్వరరావు,వెంకటాపురం మండలం కార్యదర్శి బట్ట నాగేందర్ లు పరామర్శించారు. అనంతరం ఆరోగ్య ఖర్చుల నిమిత్తం రూ 3000 నగదుతో పాటు 25 కేజీల రైస్ బ్యాగ్ అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.కాగా ఆపదలో అండగా నిలిచి ఆర్థిక సాయం అందించినందుకు బాధిత కుటుంబం దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు యూత్ సభ్యులు సోలం సుధాకర్, సోలం ఓంపతి, బంద రాము, గగ్గూరి రమేష్, పొన్నగంటి కృష్ణారావు, గురుమూర్తి, మంచర్ల వెంకటేశ్వర్లురావు, కుంట సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# పశువులకు ముద్ద చర్మవ్యాధి టీకాలు



అక్షర దర్బార్ శాయంపేట : శాయంపేట మండలం మైలారం గ్రామంలో పశువులకు ముద్ద చర్మవ్యాధి టీకాలు (లంపి స్కిన్) కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పశు వైద్యాధికారి ఎం. సునీల్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముద్ద చర్మ వ్యాధి కేవలం తెల్ల పశువులలో మాత్రమే ప్రబలుతుందని (ఆవులు, ఎద్దులు , లేగ దూడలు) బిళ్ళల రూపంలో చర్మం చిన్న చిన్న గడ్డల రూపంలో వస్తాయని అవి పగిలి సొనకారి మిగితా పశువులకు అంటుకొని వేరే పశువులకు కూడా సోకుతుందని తెలిపారు.కావున రైతు సోదరులు ముందే గుర్తించి చికిత్స మరియు టీకాలు వేయించుకొని పశువులను కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సిహెచ్ రమేష్ బాబు, రమాదేవి , ప్రమోదు రైతులు పాల్గొన్నారు




# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్ విప్లవంలో భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.
వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

**ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!**

# మీ నమ్మకమే మా బలం!

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI N0.TELTEL/2022/81915